# రాజకీయంగా గొప్ప అవకాశాలు

◆ బీఆర్ఎస్ పార్టీకే ఆర్యవైశ్యుల మద్దతు ◆ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిడ్జిల్, నవంబర్ 3 : తెలంగాణ ప్రభుత్వం ఆర్య వైశ్యులకు రాజకీయంగా గొప్ప అవకాశాలు కల్పించిందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంవీఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తోందని, రైతుల సంక్షేమ పథకాలతో దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉందన్నారు. రైతులకు రైతుబీమా, రైతుబంధు, 24గంటల ఉచిత కరెంట్, మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వవైభవం తీసుకొచ్చారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని గుర్తుచేశారు. అభివృద్ధి జరుగాలంటే మళ్లీ తెలంగాణ ప్రభుత్వం రావాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో చేపట్టిన ఉదండాపూర్ రిజర్వాయార్ పనులను ప్రతి ఒక్కరూ సందర్శించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, సంఘం నాయకులు రామ్మోహన్, శ్రీనివాసులుగుప్తా, సత్యంగుప్తా, మూర్తి, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, యాదయ్య, పురుషోత్తం, నాయకులు బాలు, శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కే ఆర్యవైశ్యుల మద్దతు

గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యుల కులస్థులను ప్రభుత్వం ఓట్లు కోసం వాడుకున్నారని, అటువంటి పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి చేశారన్నారు. అ సంఘం నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతూ మా ఓట్లు అన్ని కారు గుర్తుకే అని చెప్పారు. పని చేసే ప్రభుత్వానికి మా మద్దతు అని తెలిపారు.

### మృతురాలి కుటుంబానికి పరామర్శ

మండలంలోని వేముల గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ ఈదమ్మ(44) బ్రెయిన్‌స్ట్రోక్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో శుక్రవారం మృతి చెందింది. అలాగే అదే గ్రామంలో మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి మృతి చెందారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బీఆర్ఎస్‌లోకి వలసలు



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 3 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. నవాబ్‌పేట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 150 మంది నాయకులు శుక్రవారం మయూరీ నర్సరీ వద్ద తిరుమల హిల్స్‌లో ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. అమ్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు చంద్రప్రకాశ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సిద్ధిరాంరెడ్డి, ఆంజనేయులు, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అమ్మాపూర్ గ్రామం తరపున బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతునిస్తూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# గులాబీ పార్టీతోనే సంక్షేమం

బాలానగర్, నవంబర్ 3 : బీఆర్ఎస్‌తోనే గిరిజన ప్రజల సంక్షేమం సాధ్యమని జెడ్పీటీసీ కల్యాణి అన్నారు. మండలంలోని గుండేడ్, జేడిగుట్టతండా, పంచాంగులగడ్డతండా, కుషాయింగడ్డ తండాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం పత్తి చేనులో కూలీలతో కలిసి జెడ్పీటీసీ పత్తి తీసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా బోడగుట్ట తండా, పలుగుమీదితండా, తిర్మలాయకుంట తండా, నేలబండతండా, ఆప్పాజిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన బైక్‌ర్యాలీని టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్ ప్రారంభించి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోతిఘణపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు దేశ్‌ముఖ్ ప్రతాప్‌రెడ్డి, యాదిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ వెంకటాచారి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, వర్కింగ్ మండల అధ్యక్షుడు బాలూనాయక్, యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్, రవిజాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ మంజూనాయక్, సర్పంచ్ రమేశ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు గణేశ్‌గౌడ్, సోమ్లానాయక్, అరుణ్, బాలయ్య, లింగూనాయక్, నర్సింహులు, రవికుమార్, మల్లేశ్, శివానందరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.



బాలానగర్ : కూలీలతో కలిసి పత్తి తీస్తున్న నాయకులు



రాజాపూర్ : మోత్కులకుంటతండాలో..

### కారు గుర్తుకు ఓటెయ్యాలి

రాజాపూర్, నవంబర్ 3 : మన బతుకులు బాగుండాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోత్కులకుంటతండా, మర్రిబాయితండాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతయ్య, సర్పంచ్ రవినాయక్, వెంకట్‌నాయక్, శ్రీనివాస్, శేఖర్, సత్యయ్య, రమేశ్‌నాయక్, మహేశ్‌గౌడ్, ముస్తాఫా, విజయ్ పాల్గొన్నారు.

# కారెక్కిన కాంగ్రెస్ నాయకులు

రాజాపూర్, నవంబర్ 3 : బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరుతున్నారని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని కేస్లీతండాకు 40 కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీ నర్సింహులు, సర్పంచ్ చాందీ నర్సింహనాయక్, నజీమ్, వెంకటేశ్‌నాయక్ పాల్గొన్నారు.

# జడ్చర్లలో మొదటి రోజు నామినేషన్లు నిల్

జడ్చర్ల, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. శుక్రవారం జడ్చర్ల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు 15మంది నామినేషన్ పత్రాలను తీసుకెళ్లారు. కానీ ఎవరూ కూడా నామినేషన్లను దాఖలు చేయలేదు. జడ్చర్ల అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌లు దాఖలు చేసే కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద 100మీటర్ల వరకు 144సెక్షన్‌ను అమలు చేశారు. దీంతో జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. బందోబస్తును అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఏఎస్పీ రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి 100మీటర్ల వరకు ఎలాంటి వాహనాలను అనుమతించవద్దని అధికారులకు, పోలీసులకు సూచించారు. అదేవిధంగా నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులు ఎవరైనా అభ్యర్థితో పాటు మరో నలుగురు మాత్రమే లోపలికి రావాలని, వారికి సంబంధించిన మూడు వాహనాలను మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయ మైయిన్ గేట్ వరకు అనుమతిస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని కోరారు. ప్రతి రోజు నామినేషన్లను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు, సీఐ రమేశ్‌బాబు, ఎస్సైలు నాగరాజు, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, ఏఎస్పీ

# ప్రజల జీవితాల్లో వెలుగులు

◆ వైస్ ఎంపీపీ వెంకటాచారి

బాలానగర్, నవంబర్ 3 : బీఆర్ఎస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని వైస్ ఎంపీపీ వెంకటాచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్‌నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలే పార్టీకి అధికారాన్ని కట్టబెడతాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మ్యానిఫెస్టో సామాన్యులకు మేలు చేసేలా ఉందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. కర్ణాటకలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను పక్కన పెట్టిందన్నారు. జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని బారీ మెజార్టీని గెలుపించుకునే బాధ్యత ప్రతి నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సోమ్లానాయక్, ఎంపీటీసీ లింగూనాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు మంజూనాయక్, నాగిరెడ్డి, నాయకులు గణేశ్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్, రాంరెడ్డి, లక్ష్మయ్య, నర్సింహులు, సుధాకర్, రవికుమార్, రాంలాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌ఎంపీపీ వెంకటాచారి

# లక్ష్మారెడ్డి గెలుపే మన లక్ష్యం

◆ డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

రాజాపూర్, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల్లో మన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడమే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రధాన లక్ష్యమన్ని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, తిరుపతయ్య, మల్లేశ్‌గౌడ్, సర్పంచ్ రవినాయక్, వెంకట్‌నాయక్, శ్రీనివాస్, శేఖర్, సత్యయ్య, రమేశ్‌నాయక్, మహేశ్‌గౌడ్, ముస్తాఫా, విజయ్ పాల్గొన్నారు.

# నవాబ్‌పేట పీఎస్‌లో ఏసీబీ దాడులు

నవాబ్‌పేట, నవంబర్ 3 : ఒక భూమికి సంబంధించిన కేసులో ఉన్న నిందితులను తప్పించేందుకు డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం అందడంతో నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ కథనం మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం లోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఒక భూతగాదాలో తొమ్మిది మందిపై కేసు నమోదైంది. కాగా, వారిలో ఐదుగురిపై కేసు తొలగించాలని మల్కాపూర్‌కు చెందిన గజ్జి శేఖర్ ఎస్సై పురుషోత్తంను ఆశ్రయించాడు. ఇందుకు గానూఎస్సై రూ.5 లక్షలు డిమాండ్ చేయగా.. రూ.2 లక్షలు ఇచ్చేందుకు శేఖర్ ఒప్పందం చేసుకున్నాడు. మొదటి విడుతగా శుక్రవారం రూ.లక్ష ఇస్తున్నానని, ఎస్సైని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవాలని శేఖర్ ఏసీబీ అధికారులను సమాచారం అందించాడు. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు ఏసీబీ బృందం నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎస్సై పురుషోత్తంను అదుపులోకి తీసుకొని విచారించగా అతడి వద్ద డబ్బులు దొరకలేదు. కాగా, శేఖర్ ఫిర్యాదు మేరకు ఎస్సై పురుషోత్తంపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. శేఖర్ ఇచ్చిన ఆధారాలు పరిశీలించిన తర్వాత ఎస్సైపై ఎలాంటి చర్యలు ఉంటాయనేది వివరిస్తామన్నారు.

### పోలీస్‌స్టేషన్ ఆవరణలో హైడ్రామా..

నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు హైడ్రామా నెలకొన్నది. ఎస్సై పురుషోత్తంపై ఏసీబీ అధికారులు దాడులు చేసి డబ్బులు స్వాధీనం చేసుకున్నారనే విషయం సంచలనంగా మారింది. దీంతో మీడియా సభ్యులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్ పరిసరాలకు చేరుకొని ఆరా తీశారు. ఎస్సైని త్వరలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తారంటూ పుకార్లు వినిపించాయి. తీరా ఏసీబీ డీఎస్పీ ప్రెస్‌మీట్ ఇందుకు భిన్నంగా ఉన్నది. ఏదేమైనా ఎస్సై అవినీతి ఆరోపణలపై ప్రజలు చర్చించుకుంటున్నారు.